నేటి దినపత్రిక

18వ వసంతంలోకి...

# సూర్య

www.suryaa.com

## ఎన్టీఆర్ - కృష్ణా

బుధవారం 16 ఏప్రిల్ 2025 | పేజీలు 8


# అన్ని చెరువులను నింపుకోవాలి

**• తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదు • ఒక చుక్క నీరు కూడా చేపల చెరువులకు తరలిపోకూడదు : కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే.బాలాజీ**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈ వేసవిలో జిల్లాలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈనెల 16వ తేదీన ప్రకాశం బ్యారేజీ నుండి కాలువలకు నీటిని వదలాలని, ఒక కార్యాచరణ ప్రణాళిక ప్రకారం జిల్లాలోని అన్ని సమ్మర్ స్టోరేజ్ చెరువులను పూర్తిగా నింపుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జలవనరులు, ఆర్డబ్ల్యూ ఎస్, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో తాగునీటి స్థితిగతులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వేసవిలో ఎట్టి పరిస్థితుల్లోనూ మిగతా 2లో...




## అన్ని విద్యాసంస్థల్లో...

# ఈగల్ క్లబ్స్

- క్యాంపస్ అంబాసిడర్లకు శిక్షణ ఇవ్వాలి
- పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- మాదక ద్రవ్య రహిత జిల్లా లక్ష్య సాధనకు సమష్టి భాగస్వామ్యం అవసరం
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ :** మాదకద్రవ్య రహిత ఎన్టీఆర్ జిల్లా సాకారానికి సమన్వయ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సమష్టి కృషి అవసరమని.. మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించేందుకు, మత్తు పదార్థాలు వినియోగిస్తున్న వారిని గుర్తించి.. సక్రమ మార్గంలో నడిపించేందుకు అన్ని విద్యాసంస్థల్లో ఈగల్ (ఎలైట్ యాంటీ నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్‌మెంట్) క్లబ్‌లు ఏర్పాటయ్యేలా చూడాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నియంత్రణ, మిగతా 2లో

### ఈ నెల 22 వరకు ఆరోగ్య రక్షణకు

# పోషణ్ పఖ్వాడా

**స్పెషల్ డ్రైవ్ కింద అవగాహన కార్యక్రమాలు నిర్వహించండి : జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ :** ఈ నెల 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకు నిర్వహించే 7వ పౌష్టికాహార పక్షోత్సవం (పోషణ్ పఖ్వాడా) సందర్భంగా స్పెషల్ డ్రైవ్ కింద అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సమన్వయ శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వివిధ శాఖల అధికారులతో కలిసి పోషణ్ పఖ్వాడా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులు, మహిళల్లో ఆరోగ్యకరమైన, పోషకాలతో కూడిన ఆహారాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. పోషణ్ పఖ్వాడా ద్వారా మొదటి వెయ్యి రోజుల (గర్భస్త దశ నుంచి రెండేళ్ల వరకు) సంరక్షణపై శ్రద్ధపెట్టడం, లబ్ధిదారులు స్వయంగా తమంతట తామే పోషణ్ ట్రాకర్‌లో నమోదు చేసుకునే విధానంపై ప్రచారం చేయడం, కమ్యూనిటీ ఆధారిత నిర్వహణ కార్యక్రమం (సీఎంఏఎం) అమలు ద్వారా పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించడం, పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించేందుకు, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటుగా చేసుకునేలా చేయడం ముఖ్యాంశాలుగా ఉన్నాయన్నారు. మిగతా 2లో...

## కృష్ణాజిల్లా న్యాయ వ్యవస్థలో పనిచేయటం అదృష్టం

**కృష్ణా జిల్లా జడ్జి ఎస్.అరుణాసారిక**

వివరాలు 3లో



## నేడే ప్రజా దర్బార్

కార్యక్రమంలో పాల్గొనున్న ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

వివరాలు 4లో...



# పేద ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయం

- ఆసుపత్రి భవనాల నిర్మాణానికి 6 కోట్ల మంజూరు...
- భూమి పూజ నిర్వహించిన ఎమ్మెల్యే కుమార్ రాజా

**పామర్రు ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ :** పేద ప్రజల ఆరోగ్య రక్షణకు తమ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పామర్రులో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సామాజిక ఆరోగ్య కేంద్రంగా అప్‌గ్రేడ్ చేయడం ద్వారా ఆసు పత్రి నిర్మాణానికి ఆరు కోట్ల రూపాయలు 2

### నేడు నగరంలో..

# సీఎం పర్యటన

**భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన సీపీ**



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** పదహారవ ఫైనాన్స్ కమిషన్ ఆఫ్ ఇండియా బృందం వారి ఎన్.టి.ఆర్ జిల్లా పర్యటన నేపథ్యంలో ఈ నెల 16న భవానిపురం పోలీసు స్టేషన్ పరిధిలోని హరిత బెరం పార్క్‌లో రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఏర్పాటు చేయు మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)

## ఈ నెల 22 వరకు ఆరోగ్య రక్షణకు పోషణ్ పఖ్వాడా

పోషక విలువలు అధికంగా ఉన్న చిరుధాన్యాలను వినియోగించేలా అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో ప్రత్యేక బృందాలు ఇంటింటినీ సందర్శించాలన్నారు. పోషకాహారంపై ర్యాలీలు, సమావేశాలు తదితరాలను నిర్వహించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ డి.శ్రీలక్ష్మి, కోఆర్డినేటర్ సిహెచ్ సాయిగీత, డీఈవో యూవీ సుబ్బారావు, డీఆర్డీఏ పీడీ నాంచారరావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి పాల్గొన్నారు.

## నేడు నగరంలో సీఎం పర్యటన



కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటున్న నేపథ్యంలో మంగళవారం ఎన్.టి.ఆర్. జిల్లా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఏ.పి.ఫైనాన్స్ అడిషనల్ సెక్రెటరీ జె.నివాస్, ఇతర శాఖల అధికారులతో కలిసి భవానిపురం పోలీసు స్టేషన్ పరిధిలోని హరిత బేరం పార్క్, పరిసర ప్రాంతాలను పరిశీలించి ఏర్పాటు చేయు బందోబస్త్ ఏర్పాట్లపై అధికారులకు, సిబ్బందికి తగు సూచనలు, సలహాలను అందించారు. అనంతరం భద్రతా పరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని ఉన్నత అధికారులకు ఆదేశాలు జారి చేసారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అప్రమత్తంగా పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు, ఇతర ప్రయాణికులకు వారి ప్రయాణంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఇతర మార్గాలను నిర్దేశించే విధంగా, వాహనాల రద్దీ ఏర్పడకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సలహాలను అందించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ... ఈనెల





16వ తేదీన పదహారవ ఫైనాన్స్ కమిషన్ ఆఫ్ ఇండియా బృందం వారి ఎన్.టి.ఆర్ జిల్లా పర్యటన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వారు బేరం పార్క్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, వి.వి.ఐ.పి.లు/వి.ఐ.పి.లు పాల్గొంటారు. ఈ నేపథ్యంలో బేరం పార్క్ పరిసర ప్రాంతాలలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని చేయు కట్టు దిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, పార్కింగ్ ప్రదేశాలు, పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఫైనాన్స్ అడిషనల్ సెక్రెటరీ జె.నివాస్, డి.సి.పి.లు కె.జి.వి.సరిత, కృష్ణమూర్తి నాయుడు, ఎస్.వి.డి.ప్రసాద్, ఏ.డి.సి.పి. జి. రామ కృష్ణ, పశ్చిమ ఎ.సి.పి. దుర్గారావు, ఇతర ఏ.సి.పి.లు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అన్ని చెరువులను నింపుకోవాలి



(మొదటిపేజీ తరువాయి)

తాగునీటికి కొరత రాకుండా జిల్లాలోని 266 సమ్మర్ స్టోరేజ్ చెరువులను పూర్తిగా నింపాలన్నారు. కాలువ చివర్లో ఉన్న సమ్మర్ స్టోరేజ్ చెరువులను ముందుగా నింపాలన్నారు. నీటిని నింపుకొనుటకు అవసరమైన పైపులు, మోటార్లు, ఆయిల్స్ తదితర సామాగ్రి సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఒక చుక్క నీరు కూడా చేపల చెరువులకు పోకుండా గట్టి నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్, పంచాయత్ రాజ్, జలవనరులు, మత్స్యశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎక్కడ మంచినీటికి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా నీటిని దారి మళ్ళిస్తే వెంటనే మోటార్లను స్వాధీనం చేసుకుని తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో ఏమాత్రం జాప్యం చేయడం కానీ, రాజీ పడటం కానీ చేయరాదని హెచ్చరించారు. కార్యాలయాల్లో కంట్రోల్ విభాగాలను ఏర్పాటు చేసి తాగునీటి సమస్యలు లేకుండా పర్యవేక్షించాలన్నారు. బందరులో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు అన్ని పూర్తిగా నింపుకోవడం జరిగిందన్నారు. జిల్లాలోని ఏ చెరువులో ఏ తేదీన నీటితో నింపారు, నిలువ సామర్థ్యము, నీరు ఎన్ని రోజులు వరకు సరిపోయాయో వాటి వివరాలు అందజేయాలన్నారు. ఏ చెరువులో పూడికలు తొలగించాలో వాటి వివరాలను అందజేస్తే ఉపాధి హామీ పథకం కింద పూడికల తొలగింపు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రకాశం బ్యారేజీ నుండి నీరు వదిలితే 3 రోజులకు మచిలీపట్నం చేరుకుంటాయని జలవనరుల శాఖ అధికారులు కలెక్టర్కు వివరించారు.

ఈ సమావేశంలో జల వనరుల శాఖ ఎస్ ఈ మోహన్ రావు, ఈఈలు ఆంజనేయ ప్రసాదు, రవి కిరణ్, కిరణ్,ఆర్డబ్ల్యూఎస్ ఈఈ నటరాజు, డిపిఓ అరుణ, మచిలీపట్నం, పెడన,గుడివాడ, తాడిగడప మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు, గోపాలరావు, శ్రీనివాసరావు, భవానీ ప్రసాద్ పలువురు డి ఈ ఈ లు పాల్గొన్నారు.కోర్టు కేసుల పరిష్కారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కరించాలన్నారు. సకాలంలో వకాలతులు కౌంటర్లు దాఖలు చేయాలన్నారు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కార్యాలయాలలో ఉన్న ఎలక్ట్రానిక్ వృధా సామాగ్రిని విక్రయించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

# అన్ని విద్యాసంస్థల్లో ఈగల్ క్లబ్స్ ఉండాలి





(మొదటిపేజీ తరువాయి)

దుష్ప్రభావాలు, అవగాహన కార్యక్రమాల నిర్వహణ, కౌన్సెలింగ్ సేవలు తదితరాలపై మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన ప్రత్యేక సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై పాఠశాలలు, కళాశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఇందుకు విద్యాసంస్థల్లో క్యాంపస్ అంబాసిడర్లను గుర్తించి, వారికి అవసరమైన శిక్షణ ఇవ్వాలన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో ర్యాలీలు, సమావేశాలు, వాకథాన్ తదితరాలతో పాటు విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వం, క్విజ్ తదితర పోటీలు నిర్వహించాలన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు జీవితాన్ని ఎలా నాశనం చేస్తాయనే విషయాలను క్షుణ్ణంగా వివరించాలన్నారు. జిల్లాలో 10 ఈగల్ వాహనాలు ఉన్నందున, ఈ బృందాల ప్రణాళికాయుత చర్యల ద్వారా మంచి ఫలితాలు వచ్చేలా చూడాలని, హాట్‌స్పాట్‌లపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాలకు అడ్డుకట్ట వేసేందుకు పోలీస్, ఈగల్ బృందాలు తీసుకుంటున్న చర్యలను పోలీసు అధికారులు వివరించారు. యాంటీ నార్కోటిక్స్ స్క్వాడ్స్, డివిజన్ స్థాయిలోని సురక్షా కమిటీల పనితీరు, 1972 టోల్‌ఫ్రీ నంబరు సేవలు తదితరాలతో పాటు నియంత్రణ చర్యల్లో డ్రోన్ టెక్నాలజీ వినియోగం, నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (ఎన్‌డీపీఎస్) చట్టం ప్రకారం తీసుకుంటున్న చర్యలను ప్రస్తావించారు. జిల్లాలో ఈ ఏడాది జనవరిలో 23 ఎన్‌డీపీఎస్ కేసులు నమోదుకాగా ఫిబ్రవరిలో 9, మార్చిలో 4, ఏప్రిల్‌లో ఇప్పటివరకు ఒక కేసు నమోదైనట్లు వివరించారు.

జనవరిలో 587.97 కిలోల గంజాయిని, ఫిబ్రవరిలో 205.715 కిలోలు, మార్చిలో 27.7 కిలోలు, ఏప్రిల్‌లో ఇప్పటివరకు 80 కిలోల గంజాయిని సీజ్ చేసినట్లు వివరించారు. జిల్లాలో పోలీసు, ఈగల్ బృందాలు మరింత కృషిచేసి జిల్లాను మాదక ద్రవ్యరహితంగా మార్చడంలో కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ.. సమన్వయ శాఖల అధికారులతో కలిసి ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా విభిన్న ప్రతిభావంతులు, టీజీ, వయోవృద్ధుల సంక్షేమ అధికారి వాడ్రేవు కామరాజు, ఏసీపీ కె.వెంకటేశ్వరరావు, డీ అడిక్షన్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డా. స్వరాజ్య లక్ష్మి, డీఈవో యూవీ సుబ్బారావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, ఈగల్ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయం...



(మొదటిపేజీ తరువాయి)

నిధులు మంజూరు అయ్యాయి. ఈ నిధులతో నిర్మించనున్న నూతన భవన నిర్మాణానికి మంగళవారం ఎమ్మెల్యే కుమార్ రాజా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజలకు ఉచితంగా వైద్య సేవలందించాలనే లక్ష్యంతో ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయడం జరిగిందన్నారు. అప్ గ్రేడ్ చేసిన ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లగా 6 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసినట్లు చెప్పారు. తమ ప్రభుత్వం ఏర్పడిన దాదాపు పది నెలల కాలంలోనే ఆసుపత్రి భవనాల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, మరో 10 నెలల కాలంలో నిర్మాణ పనులు పూర్తిచేసి వీటిని ప్రారంభిస్తామన్నారు. అంతేకాక తమ ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని చెప్పుకునేందుకు ఇప్పటికే నియోజకవర్గంలో కోట్లాది రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి ఏమాత్రం జరగలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దూర దృష్టితో పేదలకు ఉచిత వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ కేంద్రంలో ఆరు కోట్ల రూపాయల నిధులతో సామాజిక ఆరోగ్య కేంద్రం భవనాల నిర్మాణం చేపట్టడం శుభదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, ఆసుపత్రి సర్వీసుల జిల్లా కో- ఆర్డినేటర్ డాక్టర్ ఎ.వి.శేషుకుమార్, పామర్రు సామాజిక ఆరోగ్య కేంద్రం సూపర్నెంటెండెంట్ డాక్టర్ టి.సుధేష్ బాబు, వైద్యులు డాక్టర్ నీలిమ, డాక్టర్ దీప్తి, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ సుధారాణి, డాక్టర్ రోషని, డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ మల్లికార్జున రావు, ఆసుపత్రి సిబ్బంది, ఆంధ్రప్రదేశ్ మెడికల్ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ డిఇఇ ఎస్.వి.వి. సత్యనారాయణ, జేఈ పి.రాహుల్, తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు విద్యార్థులకు చేయూత, బ్లడ్ డొనేషన్ క్యాంపులు




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్ఫూర్తిదాయకమైన సేవలందిస్తూ స్ఫూర్తి ఫౌండేషన్ ముందంజలో నిలుస్తోంది. తమస్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా పేదలకు విద్యార్థులకు చేయూత అందించడం, బ్లడ్ డొనేషన్ క్యాంపులు, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు నీలపాల ఫణి కుమార్ తెలిపారు. స్థానిక రామాలయంలో మంగళవారం 'సాయి' జన్మదినం సందర్భంగా వారి సహకారంతో 'స్ఫూర్తి ఫౌండేషన్' ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసారు. కార్యక్రమానికి అనూహ్య ప్రజాస్పందన లభించిందన్నారు. మున్ముందు మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టి పేదల సేవే లక్ష్యంగా తమ స్ఫూర్తి ఫౌండేషన్ ముందడుగు వేస్తుందని ఫణి కుమార్ తెలిపారు.తమ సంస్థని ఆదరిస్తున్న ప్రజానీకానికి శుభాభినందనలు తెలిపారు. ఆపదలో రక్తం అవసరమైన వారికి రక్తదాత సహకారంతో, ప్రాణదాతలుగా నిలుస్తామన్నారు. పేద ప్రజల విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా తమ సంస్థను మరింత ముందుకు నడిపిస్తామని, దానికి మీ అందరి సహాయ సహకారాలు లభించడం ఆనందదాయకంగా ఉందన్నారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన జన్ను సుబ్బారావు మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ సేవలు వెలకట్టలేనివన్నారు. స్వచ్ఛందంగా రక్తదాతలు ముందుకు రావడం ఆనందదాయకంగా ఉందన్నారు.వైస్ ప్రెసిడెంట్ కొండేటి దుర్గా రావు, ఎండి సలీమ్ తెలుగు యువత నియోజకవర్గ ప్రెసిడెంట్, డాక్టర్ రాజశేఖర్ బ్లడ్ బ్యాంకు ఇంచార్జ్ కొడాలి మణిబాబు, ఐనాల సుధాకర్, నవీన్, బండికట్ల రాము, స్వర్ణలత, తుంగా నరేష్, పొదిలి కుటుంబరావు స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## కన్నులపండువగా.. పల్లెపండుగ రహదారుల ప్రారంభోత్సవాలు




**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం నియోజకవర్గంలో 'పల్లెపండుగ' రహదారుల ప్రారంభోత్సవ కార్యక్రమాలు కనుల పండువగా జరుగుతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు మండుటెండల్లో సైతం గ్రామాల్లో పర్యటిస్తూ సీసీ రోడ్లను ప్రారంభిస్తున్నారు.మైలవరంలోని పూరగుట్టలో వరకు రూ.64 లక్షల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో 1080 మీటర్ల పొడవునా నిర్మించిన సిమెంట్ రహదారిని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మంగళవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ పూరగుట్ట ప్రజలకు మౌలిక వసతులు కల్పించడానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తున్న ప్రధాని మోడీకి, సీఎం చంద్రబాబుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నో ఏళ్ల కల ఎమ్మెల్యే కృష్ణప్రసాదు కృషితో కార్యరూపం దాల్చిందని పూరగుట్ట నివాస ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదుకి ఘన స్వాగతం లభించింది. పశువుల నీటి తొట్టెను పరిశీలించారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

### చంద్రగూడెంలో రూ.52లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం



మండలంలోని చంద్రగూడెంలో రూ.52లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి కాగా, వీటిని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మంగళవారం ప్రారంభించారు. ఇక్కడ 933 మీటర్ల పొడవునా సిమెంట్ రోడ్లను నిర్మించారు.మైలవరం నియోజకవర్గంలో వివిధ గ్రామీణ ప్రాంతంలో అభివృద్ధికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుంచి రూ.27.52 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఇందులో మైలవరం మండల అభివృద్ధికి రూ.5 కోట్లు కేటాయించగా, తాజాగా ఆయా అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదుకి ఘన స్వాగతం లభించింది. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నున్న హైస్కూలు విశిష్టత, సౌకర్యాలను తెలిపే బ్రోచర్‌ను ఆవిష్కరణ




**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ హైస్కూల్ (జెడ్పీహెచ్ఎస్) విజయగాథలు, ప్రశంసలు, విజయాలు తెలిపే చైతన్యవంతమైన, బహుళ వర్ణాల బ్రోచర్‌ను ఎన్టీఆర్ జిల్లా పాఠశాల విద్యా అధికారి (డీఎస్ఈవో) యూవీ సుబ్బారావు మంగళవారం ఆవిష్కరించారు. విద్యావేత్తలు, క్రీడలు, పాఠ్యేతర కార్యకలాపాలలో పాఠశాల విశిష్టత, సమగ్ర విద్యార్థుల అభివృద్ధికి దాని నిబద్ధతను ప్రతిబింబించేలా బ్రోచర్‌ను ముద్రించారు. నున్న హైస్కూల్లో 2025-26 విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదును గణనీయంగా పెంచే లక్ష్యంతో చేపట్టిన 'బడి బాట' కార్యక్రమంలో భాగంగా, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఆకర్షించేందుకు ప్రత్యేకంగా బ్రోచర్‌ను రూపొందించారు. నగరంలోని విజయవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) ఆవరణలోని డీఎస్ఈవో కార్యాలయంలో ఈ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్ఇఒ యువి సుబ్బారావు మాట్లాడుతూ కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా విద్యార్థులను ఆకట్టుకునేందుకు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు చేస్తున్న కృషిని కొనియాడారు. నున్న హైస్కూల్ పలు విభాగాలలో అద్భుతంగా రాణిస్తుండటంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. సుమారు ఏడు ఎకరాల సువిశాల స్థలంలో పాఠశాల "కార్పోరేట్-శైలి" వాతావరణాన్ని కలిగి ఉందని వివరించాడు. పాఠశాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా అనేక మంది దాతృత్వవేత్తలు మద్దతు ఇవ్వడానికి ముందుకు వస్తున్నారని తెలిపారు. జడ్పీహెచ్ఎస్ నున్న కేవలం చదువులోనే కాకుండా క్రీడలు, సాంస్కృతిక, పాఠ్యేతర కార్యక్రమాల్లో కూడా రాణిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. విశాలమైన ఏడు ఎకరాల క్యాంపస్‌లో ఉన్న ఈ పాఠశాల విద్యార్థులకు అనేక రకాల సౌకర్యాలను అందిస్తుందన్నారు. పూర్వ విద్యార్థులు డైనింగ్ హాల్, కిచెన్, సైన్స్ ల్యాబ్, సైకిల్ షెడ్‌లను ఏర్పాటు చేయడం ద్వారా గణనీయంగా సహకరిస్తున్నారన్నారు. అదనంగా, రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ బాల బాలికలకు ఆధునిక, పరిశుభ్రమైన అధునాతన మరుగుదొడ్డి సదుపాయాన్ని నిర్మించింది, ఇందులో బాలికలకు ప్రత్యేక విశ్రాంతి గది ఉంది, దీనికి ఆయన ప్రత్యేకంగా దాతలకు అభినందనలు తెలిపారు. విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్‌ను పెంపొందించే ఉద్దేశంతో జిల్లాలోనే మొట్టమొదటిగా బ్రోచర్‌ను ముద్రించిన నున్న హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు, టీచింగ్ స్టాఫ్, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ, పూర్వ విద్యార్థుల సహకార ప్రయత్నాలను సుబ్బారావు ప్రశంసించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను జడ్పీహెచ్ఎస్ నున్న ఇతర ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, క్యాంపస్‌లోని సౌకర్యాలను ప్రత్యక్షంగా చూసేందుకు వారిని ప్రోత్సహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు వజ్రాల భూపాల్‌రెడ్డి, ప్రథమ సహాయకుడు సూరపనేని రవిప్రసాద్, స్టాఫ్ సెక్రటరీ పట్నాల నాగేశ్వరరావు, ఎస్ఎంసి చైర్మన్ కుమార్ పాల్గొన్నారు.

## సింగలూరు "షీ" టీమ్ స్వచ్ఛ దాతృత్వం అభినందనీయం

**చంద్రాల పంచాయతీకి చెత్త సేకరణ రిక్షా**

**సింగలూరులో ఇంటింటికీ చెత్త బుట్టలు**





**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** చంద్రాల పంచాయతీకి తడి చెత్త పొడి చెత్త సేకరణ రిక్షా, సింగలూరు లో ఇంటింటికి తడి పొడి చెత్త సేకరణ డస్ట్ బిన్లను మంగళవారం అందచేసారు. ఉదయం 11 గంటలకు భాగ్యవిధాత ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సింగలూరు హోమ్ ఎకో ఫ్రెండ్లీ ప్రొడక్ట్స్"షీ"(మహిళలు నిర్వహిస్తున్న విస్తరాకుల తయారీ కేంద్రం) సౌజన్యంతో శ్రీ బండారు బ్రహ్మారావు శీతామహలక్ష్మి కమ్యూనిటి హాల్ వద్ద సింగలూరులోని కుటుంబాలకు డస్టుబిన్లు, చంద్రాల పంచాయతీ సర్పంచ్ కె. అర్జున రావు, ఉప సర్పంచ్ నందం శ్రీనివాస్, కార్యదర్శి రాజేష్‌లకు ముఖ్యఅతిథి ఎంపిడిఓ టి. విజయసారథి, ఏఓ ఇమ్రాన్, భాగ్యవిధాత ఛైర్మన్ బండారు శ్యామ్ కుమార్ అందచేసారు.

ఈ సందర్భంగా "షీ" టీమ్ ఆర్గనైజర్ బండారు సరస్వతి, సభ్యుల కృషి, స్వచ్ఛ సింగలూరుకు షీ టీమ్ దాతృత్వం ఎన్నతగినదని ఎంపిడిఓ విజయసారథి అభినందించి, కృతజ్ఞతలు తెలిపారు. సింగలూరు గ్రామస్తులు పాల్గొన్నారు.



## నేడే ప్రజా దర్బార్

**కంచికచర్ల ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ :** స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం ప్రజా దర్బార్ కార్యక్రమం ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నిర్వహించనున్నారు. పంచాయతీ కార్యాలయంలో ఉదయం 10గంటల నుంచి సౌమ్య ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల వద్ద నుంచి వినతులను అధికారులు, కూటమి నేతలతో కలిసి స్వీకరిస్తారు. మండల కేంద్రంలోని ప్రజలు వారి వారి సమస్యల పట్ల వినతులను ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా శాసన సభ్యురాలు సౌమ్య దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాల్సిందిగా కోరారు.

## సైంటిఫిక్ అడ్వాన్స్‌మెంట్స్‌పై రెండు రోజుల జాతీయ సదస్సు




**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్ మండలం నున్నలోని వికాస్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో నమీబియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ కె వెంకటేశ్వర్లు కీలక సాంకేతికతలు ఆవిష్కరణలలో సైంటిఫిక్ అడ్వాన్స్‌మెంట్స్ - 2025 పై రెండు రోజుల జాతీయ సదస్సును మంగళవారం ప్రారంభించారు. వర్ధమాన ఇంజనీర్లు, పరిశోధకులకు వారి పనిని ప్రదర్శించడానికి, ఆలోచనలను మార్పిడి చేసుకోవడానికి, వాస్తవ ప్రపంచ సవాళ్లకు వినూత్న పరిష్కారాలను అన్వేషించడానికి డైనమిక్ ప్లాట్‌ఫారమ్‌ను అందించడం సదస్సు యొక్క ప్రాథమిక లక్ష్యం. ఈ సదస్సులో ఆంధ్ర ప్రదేశ్ల, తెలంగాణ వ్యాప్తంగా వివిధ సంస్థల నుండి 117 మంది విద్యార్థులు, పరిశోధనా పండితులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పరిశోధనా పండితులు, పరిశ్రమ నిపుణులు మొత్తం 177 పరిశోధనా పత్రాలు సమర్పించడం, విభిన్న శాస్త్ర, సాంకేతిక అంశాలను ప్రతిబింబించింది. ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు తన ప్రారంభోపన్యాసంలో, బహుళ రంగాలలో ప్రపంచ అభివృద్ధిని నడిపించడంలో సాంకేతికత కీలక పాత్రను ఎత్తిచూపారు. ఆధునిక జీవితంలో సాంకేతికత అంతర్భాగమైందని, కమ్యూనికేషన్, హెల్త్‌కేర్ నుండి రవాణా, మౌలిక సదుపాయాల వరకు ప్రతిదానిపై ప్రభావం చూపుతుందని ఆయన పేర్కొన్నారు. అతను రాకెట్ ఇంజిన్ డిజైన్‌లో అత్యాధునిక ఆవిష్కరణల గురించి అంతర్దృష్టులను పంచుకున్నాడు, ఏరోస్పేస్ పరిశ్రమను పునర్నిర్మించే పురోగతిని నొక్కి చెప్పాడు. విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్ పరిశోధనా నైపుణ్యాన్ని పెంపొందించడంలో ఇటువంటి సదస్సుల ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. "తమ ఇంజినీరింగ్ కోర్సును పూర్తి చేయడానికి ముందు, విద్యార్థులు తమ పరిశోధనలను బహుళ సమావేశాలలో ప్రదర్శించాలని లక్ష్యంగా పెట్టుకోవాలి. ఈ బహిర్గతం సాంకేతిక విశ్వాసం, ప్రపంచ దృక్పథాన్ని రెండింటినీ పెంచుతుంది," అన్నారాయన. వికాస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్‌విఎస్ పరమేశ్వరరావు మాట్లాడుతూ, ఎన్‌సిఎస్ఎకెటిఐ 2025 విశిష్టమైన జ్ఞాన-భాగస్వామ్య వేదికగా పనిచేస్తుందని, భాగస్వాములు తోటి ఆవిష్కర్తలతో కనెక్ట్ అయ్యేందుకు, భవిష్యత్తులో సాంకేతిక నిపుణులుగా అభివృద్ధి చెందడానికి సహాయపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ నరెడ్ల నర్సిరెడ్డి, డైరెక్టర్ నరెడ్ల కీర్తి, కాన్ఫరెన్స్ కన్వీనర్ డాక్టర్ పవన్ సాయి, పలువురు అధ్యాపకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి






**కంచికచర్ల ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ :** అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి 20 వరకు జరుగు అగ్నిమాపక వారోత్సవాల లో భాగంగా రెండవ రోజు మంగళవారం ఫైర్ స్టేషన్ అధికారి టి.శ్రీనివాసరరావు అధ్వర్యంలో కంచికచర్ల, జుజ్జూరు రోడ్డులో బస్ స్టాండ్‌లో, జాతీయ రహదారిపై సినిమా హాల్‌లో ఆల్పాలో, అగ్ని మాపక గోడ పత్రిక, పాంప్లెట్లు పంపిణీ చేశారు. ప్రజలకు, యాజమాన్యం నికి అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అనుకోకుండా అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ముఖ్యంగా మహిళలు వంటగదిలో తీసుకోవలసిన జాగ్రత్తలపై క్షుణ్ణంగా అవగాహన కనిపించారు. అలాగే ఆర్‌టిసి బస్టాండ్,సినిమా హాల్, అల్పాలలో ఫైర్‌కు సంబంధించిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు తీసుకోవాలి అని సూచించారు. అనుకోకుండా మాల్స్ లో గాని థియేటర్లలో గాని అగ్నిప్రమాదం ఏర్పడితే అక్కడ తీసుకోవలసి ముందస్తు జాగ్రత్తలు వారికి వివరించారు. జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న కూరగాయల షాపులు, చిల్లర దుకాణాలు దారులకు, వివిధ షాపులు యాజమానులకు అగ్నిప్రమాదం జరిగితే ముందుస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఫైర్ జరిగినప్పుడు ముందుస్తు జాగ్రత్తలు తీసుకున్న వెంటనే ఫైర్ స్టేషన్‌కు ఫోన్ చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ సిబ్బంది కె.ప్రవీణ్ కుమార్, కె జయరాం, జి శేఖర్ బాబు, ఎం శ్రీనివాస రావు, అశోక్, షేక్ తాజుద్దీన్, సంజయ్ వర్మ, జి రాజశేఖర్, జీవి నరస్సయ్య, షేక్ సుభాని, ఎస్ శ్రీనివాస్, జి జీవన్, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించిన వీఎంసీ ఫైర్ ఆఫీసర్స్






**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి మంగళవారం ఉదయం జయరాం సినిమా థియేటర్, గాంధీనగర్, సాయిరాం సినిమా థియేటర్, సౌమ్య సినిమా థియేటర్, చిట్టి నగర్ ఆకస్మిక తనిఖీ చేసారు వి యం సి సిబ్బంది. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజా, ఎన్టీఆర్ కాంప్లెక్స్ వ్యాపారస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గత పది నెలల పరిపాలనపై మాజీ ఎమ్మెల్యే సింహాద్రి ధ్వజం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ 10 నెలల పాలనపై మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ధ్వజమెత్తారు. స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇసుక, బుసక, మద్యం, పేదల బియ్యం దొడ్డి దారిన అమ్మకాలు చేసి దేనిని వదలకుండా శాసన సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ కుటుంబ సభ్యులు దోచుకుంటున్నారని సింహాద్రి ధ్వజమెత్తారు. గత వైసిపి ప్రభుత్వం లో మంజూరైన నిధులతో ప్రస్తుత అవనిగడ్డ కోడూరు రహదారి నిర్మాణ పనులు చేస్తున్నారని కాదని చెప్పగలరా అని సూటిగా ప్రశ్నించారు. ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ కుమారుడు, అల్లుడు వారికి ఇష్టం వచ్చిన రీతిలో అవినీతికి పాల్పడుతున్నారని, ఈ అవినీతిలో వారికి భాగం లేదని ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ చెప్పగలరా అన్నారు. నియోజకవర్గానికి ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ కుమారుడా అల్లుడా అనేది కూడా నియోజకవర్గ ప్రజలకు అర్థం కాని పరిస్థితిలో ఉన్నారన్నారు. మండలి పెయిడ్ ఆర్టిస్టులతో ప్రెస్ మీట్ పెట్టించి నాలాంటి గొప్ప వ్యక్తి మరి ఎవరు లేరు అనే విధంగా ఊదరగొట్టించుకోవడం ప్రస్తుత ఎమ్మెల్యేకి దక్కిందని ఆయనకు ఇటువంటి విషయాలు పెట్టిన విద్య లాంటిది అన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడిన ఎమ్మెల్యేలు ఎవరైనా రాష్ట్రంలో ఉన్నారు అంటే మొట్టమొదటిగా గుర్తుకు వచ్చే వ్యక్తి ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ అని అన్నారు. ఎదురు మొండి ఏటి మొగ బ్రిడ్జి నిర్మాణానికి109 కేటాయించింది జగన్మోహన్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు. నేడు రైతులకు ఎగరానికి 30 వేల రూపాయలు నష్టపోయారని రైతులకు సరైన గిట్టుబాటు ధర కూడా లేక రైతాంగం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుంటే రైతు సమస్యలు గాలికి వదిలేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. గత సంవత్సరం ఇదే సమయంలో ధాన్యం బస్తా 2200 ఉంటే నేడు 1500 ఉందని మినుములు కింటాలు పదివేల రూపాయలు ఉంటే నేడు 7500 మాత్రమే ఉందని రాష్ట్ర ప్రజలకు జగన్ మోహన్ రెడ్డి పాలనలో నిత్య కళ్యాణం పచ్చ తోరణంగా ఉంటే నేడు రాష్ట్ర ప్రజలు పడుతున్న బాధలు వర్ణనాతీతం అని ఎన్నికలలో అలిమి కానీ వాగ్దానాలు ఎన్నో చేసి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మరిచిపోయిందన్నారు.

సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర ప్రజలు రోడ్డు మీదకు వచ్చి ఓటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని సింహాద్రి రమేష్ బాబు ఓటమి ప్రభుత్వ పాలనపై విరుసుకు పడ్డారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు సింహాద్రి వెంకటేశ్వరరావు కృష్ణాజిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గుర్రం బసవయ్య, అవనిగడ్డ మాజీ సర్పంచ్ నలకుర్తి పృథ్వీరాజు లు ప్రభుత్వం నేడు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. అరాచక పాలనపై కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కులంకుషంగా వివరించారు. నేడు జరిగే అభివృద్ధి పనులన్నీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మంజూరు చేసిన నిధులే అని కాదని కూటమి నాయకులు ఎవరైనా చెప్పగలరా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో అవనిగడ్డ జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, వైసీపీ రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి గాజులు జై గోపాల్, పాత ఎడ్లంక మాజీ సర్పంచ్ సైకం బాబురావు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, మండల యూత్ నాయకులు చింతలపూడి బాల భాస్కరరావులతో పాటు పలువురు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాదాలపై అవగాహన

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వెంటనే చేపట్టవలసిన చర్యలను తెలియజేసే విధంగా ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేస్తున్నట్లు ఫైర్ స్టేషన్ అధికారి పిఎస్ వి వి ప్రసాద్ తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజైన మంగళవారం స్థానిక బస్టాండ్, వ్యాపార సముదాయాలు, మోర్ సూపర్ మార్కెట్ వద్ద అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. వ్యాపార సముదాయాల దగ్గర అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. అనుకోకుండా సంభవించడం వెంటనే ఫైర్ స్టేషన్ అధికారులకు సమాచారం అందించాలని కరపత్రాలను ఉన్న ఫోన్ నెంబర్లకు కాల్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కృషి, పట్టుదల ఉంటే ఉత్తమ ర్యాంకులు

**వికేఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు**



**గన్నవరం, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ :** కృషి, పట్టుదల ఉంటే ఉత్తమ ర్యాంకులు సాధించడం సాధ్యమని వికేఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు అన్నారు. ఇంటర్మీడియట్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థుల అభినందన కార్యక్రమం మంగళవారం కళాశాలలో జరిగింది. తల్లిదండ్రుల సమక్షంలో టాపర్లుగా నిలిచిన 30 మంది విద్యార్థులను దృశ్యాలువాతో ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. విజయవాడ ఏలూరు మధ్యలో ఉన్న ఏకైక ప్రభుత్వ ఎయిడెడ్ కళాశాల వీకేఆర్ కళాశాల అని చెప్పారు. ఈ కళాశాలలో ఇంటర్మీడియట్ తో పాటు డిగ్రీ విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించడం, జాబ్ పొందేలా తయారు చేయడం జరుగుతుందన్నారు. గన్నవరం నియోజకవర్గంలోని విద్యార్థులు అందరూ ఈ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు తేజా కుమారి, ప్రమీల, దుర్గ భవాని, క్రాంతి, ఉషశ్రీ, జాషువా, చిన్నారి, ఏసుబాబు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆధ్వర్యంలో రెవెన్యూ సమస్యలపై జిల్లా స్థాయి కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా భూముల అలినేషన్, 22 ఏ లో ఉన్న ప్రైవేటు భూములు, భూముల అసైన్మెంట్, ఇనాం భూములు, ఆర్ ఓ ఆర్ అండ్ వెబ్లాండ్, రిసర్వే, నీటి పన్ను తదితర రెవెన్యూ అంశాలలో తలెత్తుతున్న సమస్యలను చర్చించి జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యశాలలో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, మచిలీపట్నం గుడివాడ ఉయ్యూరు ఆర్డీవోలు స్వాతి, బాలసుబ్రమణ్యం, హేలా షారోన్ కలెక్టరేట్ ఏవో ఆంజనేయ





## పాదచారులకు మజ్జిగ పంపిణీ

**పమిడిముక్కల ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హనుమంతపురం గ్రామానికి చెందిన వెండి వ్యాపారస్తులు పైడిముక్కల బాను ప్రతాప్ కిరణ్ తన కుమార్తె పైడిముక్కల శ్రావణ సంధ్య 13వ జయంతి సందర్భంగా హనుమంతపురం (గడ్డిపాడు) అడ్డరోడ్డు వద్ద పాదచారులకు సుమారు 2000 మందికి మంగళవారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల పరిషత్ వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్ ఈ సందర్భంగా భాను ప్రతాప్ కిరణ్ ను అభినందించారు. వార్డు సభ్యులు కొడాలి శేఖర్, కలపాల రవీంద్ర, ముదునూరి నాగరాజు, బంద్రపల్లి వెంకటేశ్వరరావు, బొల్లా నాగేశ్వరరావు, ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వేదాన్ష్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్



**నందిగామ, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్:** ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపును మండవ కృష్ణ కుమారి సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేదాన్ష్ పాలి క్లినిక్ ( శ్రీ భవాని హాస్పిటల్ వారి) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హాస్పిటలను సందర్శించి నందిగామ పట్టణ, పరిసర ప్రాంత ప్రజలకు ఈ వైద్య శిబిరం ద్వారా ఎన్నో విశేష సేవలను అందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దాసు వెంకట నాగేశ్వరావు క్యాంపు చైర్మన్ మారం అమరయ్య చవట నాగేశ్వరావు,ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, ఆర్ఎంపి డాక్టర్ల సంఘం నాయకులు డివి నాగేశ్వరావు, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్యకార భరోసా విడుదల పట్ల లకనం హర్షం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఈ నెల 26 న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి చేతుల మీదగా మత్స్యకార భరోసా మత్స్యకారులకు అందించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించడం పట్ల టీడీపీ నేత ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకారుల సేవ సమితి ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజానేయులు హర్షం వ్యక్తం చేసారు. మంగళవారం స్థానిక నియోజకవర్గం టీడీపీ కార్యాలయంలో విలేఖర్లతో మాట్లాడుతూ సముద్రములో చేపల వేట నిషేధ కాలంలో మత్స్య భరోసా రూ10వేల నుంచి రూ 20 వేలకు పెంచుతామని ఇచ్చిన హామీ ని కూటమి ప్రభుత్వం నేరవేర్చిందన్నారు. ఈ మేరకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవణ్ కళ్యాణ్ లకు కృత్షతలు తెలిపారు.

## సుజనా అకాడమీ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్‌లోకి హిందూ కాలేజ్, ఇంజనీరింగ్ కాలేజీ విలీనం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సుజనా అకాడమీ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ లోకి దైతా మధుసూదనశాస్త్రి వెంకటేశ్వర హిందూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విలీనం.. యలమంచిలి జనార్ధనరావు, దైతా మధుసూదన శాస్త్రి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ గా నూతన అవతరణ. చిలకలపూడిలోని కళాశాల ఆవరణంలో లాంఛనంగా విలీన కార్యక్రమం.. మెంటార్ గా వ్యవహరించనున్న వీఆర్ సిద్దార్ధ ఇంజనీరింగ్ కళాశాల మేనేజ్మెంట్ టీమ్ సుజనా గ్రూప్ చైర్మన్ ఎమ్మెల్యే సుజనా చౌదరికి విలీనలు పత్రాలు అందించిన హిందూ విద్యా సంస్థల గ్రూప్ అధ్యక్షులు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, కార్యక్రమంలో పాల్గొన్న సుజనా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ చైర్మన్ పీవీ రావు, మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు బోడే ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, కాగిత కృష్ణ ప్రసాదు, మట్టా ప్రసాద్, బండి రామకృష్ణ, కొనకళ్ళ జగన్నాధరావు, మోటమర్రి బాబా ప్రసాద్, గోపు సత్యనారాయణ, ఇలియాస్ పాషా,బత్తిన దాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ టైమ్ రికార్డులతో లైఫ్ స్కిల్స్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్



### రాష్టస్థాయిలో సెకండ్ జిల్లా స్థాయిలో ఫస్ట్ నియోజకవర్గస్థాయిలో ఆల్ టైం రికార్డ్ సొంతం... లైఫ్ స్కిల్స్

**జగ్గయ్యపేట ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ :** పట్టణంలో గల లైఫ్ స్కిల్స్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు అత్యధిక మార్కులతో ఆల్ టైం రికార్డ్ సాధించారు అని కళాశాల ప్రిన్సిపాల్, యాజమాన్యం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ ఒకేషనల్ ఫలితాలలో లైఫ్ స్కిల్స్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ మరోసారి తన రికార్డులను తానే తిరగరాసి రాష్ట్రస్థాయిలో సెకండ్ రాష్ట్రస్థాయిలో సెకండ్ ర్యాంకు జిల్లాస్థాయిలో ఫస్ట్ ర్యాంకు నియోజకవర్గస్థాయిలో ఆల్ టైం ఫస్ట్ రికార్డులను సాధించిందని తెలిపారు. రాష్ట్ర జిల్లా, నియోజకవర్గ స్థాయిలో ఆల్ టైమ్ రికార్డు లతో దూసుకుపోతున్న లైఫ్ స్కిల్స్ ఒకేషనల్ జూనియర్ కాలేజీ విద్యార్థిని విద్యార్థులను స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ ఘనంగా సన్మానించారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ సాంప్రదాయ కోర్సుల కంటే (రెగ్యులర్ డిగ్రీల) వృత్తి విద్య కోర్సుల (ఒకేషనల్ కోర్సులు) ద్వారా వెంటనే ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందవచ్చని అన్నారు. అలాగే ఎవరైతే ఎక్కువ ప్రాక్టికల్ నాలెడ్జి కలిగి ఉంటారో వారు వృత్తి విద్యలలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. ఒకేషనల్ కోర్సులతో ముందుకు వెళ్తున్న లైఫ్ స్కిల్స్ ఒకేషనల్ జూనియర్ కాలేజీని అభినందించారు. ఇంకా ఎన్నో అత్యున్నత కోర్సులను ఏర్పాటు చేసి జగ్గయ్యపేట నియోజకవర్గ విద్యా ర్థిని విద్యార్థులకు మంచి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆకాంక్షించారు. సీనియర్ ఇంటర్ ఒకేషనల్ ఫలితాలలో రాణి 952/1000, సుస్మిత 938/1000 కే.శైలజ 923/1000, క్రాంతి తేజ 834/1000 మార్కులు సాధించారని అలాగే జూనియర్ ఇంటర్లో ఈ చైతన్య 475/500 డి త్రివేణి 472/500 యు ఉమా మహేశ్వరి 435 బై 500 ఎల్ భువనేశ్వరి దేవి 430/500 మార్కులు సాధించి జిల్లా స్థాయిలోనే ది బెస్ట్ ఒకేషనల్ జూనియర్ కాలేజీ గా పేరుగాంచిందని ఆయన తెలిపారు. ఈ అద్భుతాలు సృష్టించిన విద్యార్థులకు ఫలితాలు సాధించడంలో విశేష కృషి చేసిన విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ అధ్యాపక బృందానికి కళాశాల యాజమాన్య చైర్మన్ రంగాపురం నరసింహారావు గౌరవ చైర్మన్ కొత్తమాసు మల్లికార్జున్ రావు గౌరవ అధ్యక్షులు తంగెళ్ల వెంకటేశ్వర రాజు ప్రెసిడెంట్ జల్లా తిరుపతిరావు సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పెనుగొండ వెంకట రాజీవ్ జాయింట్ సెక్రటరీ వంగరి వెంకట లక్ష్మీనారాయణ పెనుగొండ వెంకట సతీష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ జూటూరు వెంకటేశ్వర్లు కొల్లా నాగ రమేష్ అభినందించారు.

## తెలంగాణలో ఇంటి శ్రీనివాసరావుకు ఘన సన్మానం



**జగ్గయ్యపేట ఏప్రిల్ మేజర్ న్యూస్ :** ఎక్స్ ప్రెస్ రైల్లో ఐదు సాధారణ భోగి ఉండాలని సంకల్పంతో దేశవ్యాప్త ప్రధానమంత్రికి కోటి ఉత్తరాల ఉద్యమాన్ని ఆంధ్రప్రదేశ్లో దిగ్విజయంగా జరిపించిన ఫలితంగా ఇటీవల దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ ప్రతి ఎక్స్ ప్రెస్ ట్రైన్‌లో నాలుగు భోగిని పెంచుతున్నట్లు ధ్రువపత్రం పంపించారు. సుమారు పది లక్షల ఉత్తరాలు ప్రధానమంత్రి చేరవేసిన జనరల్ బోగీల సాధన సమితి ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ పెంటి శ్రీనివాసరావుకు తెలంగాణలో ఘన సన్మానం లభించింది. భారతదేశం వ్యాప్తంగా ప్రతి ఎక్స్ ప్రెస్ రైలులో ఐదు సాధారణ భోగి ఉండాలనే డిమాండ్తో ప్రజల నుండి కోటి ఉత్తరాల ఉద్యమాన్ని మొదలుపెట్టిన ఉద్యమ రథసారథి డాక్టర్ పరికిపండ్ల అశోక్ పెంటి శ్రీనివాసరావును తెలంగాణ రాష్ట్రంలోని మహబూబాబాద్ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ మాట్లాడుతూ జనరల్ బోగీల ఉద్యమాన్ని ఆంధ్రప్రదేశ్లో దిగ్విజయం చేసినందుకు సన్మానించడం జరుగుతుందని ముందు ముందు రైల్వే లలో జరిగే అనేక ఉద్యమాలకు నేతృత్వం వహించాలని కోరారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట ప్రాంతంలోని మిత్రులు కుల బాంధవులు బిసి సంఘ నాయకులు మిత్రులు శ్రీనివాసరావును అభినందించారు.

## నెల్లూరు రవీంద్ర భారతి పాఠశాల వార్షిక దినోత్సవం




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం నెల్లూరు రవీంద్ర భారతి పాఠశాల వార్షిక దినోత్సవంను లక్ష్మీ టాకీస్ సెంటర్ లోని ఎన్ కన్వెన్షన్ హల్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపర్డెంట్ ఆశాలత, పీడియాట్రిక్ వైద్యురాలు గౌరీ పాల్గొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ మొదటిగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా నెల్లూరు రవీంద్ర భారతి పాఠశాల యాజమాన్యం విద్యార్థులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు కొన్ని సినిమా పాటలకు నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఎల్కేజీ విద్యార్థి లితీష్ రాజ్ డాన్స్ ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. నెల్లూరు రవీంద్ర భారతి పాఠశాల వార్షికోత్సవ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రవీంద్ర భారతి పాఠశాల సంస్థల డీన్ శ్రీకాంత్ యాదవ్, ప్రధానోపాధ్యాయురాలు సీతామహాలక్ష్మి, ఉపాధ్యాయులు శాంత కుమారి, ప్రసన్న,ఉమ, పాఠశాల సూపర్వైజర్ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.



## పన్ను ఎగవేతను అరికట్టాలి : కలెక్టర్ డీ కే బాలాజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో పన్ను ఎగవేతదారులను గుర్తించి పన్ను చెల్లింపు పరిధిలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఆయన కలెక్టరేట్లోని తన చాంబర్లో వాణిజ్య పన్నుల శాఖ అధికారులతో పన్ను ఎగవేతను అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పలువురు వ్యాపారులు పన్ను ఎగవేతకు అక్రమ మార్గాలు ఎంచుకుంటున్నారని, జీఎస్టీ నంబరు తీసుకుంటూనే ఏటా ఎంత వ్యాపారం చేస్తున్నారో కచ్చితమైన లెక్కలు చూపకుండా పన్ను ఎగ్గొడుతున్నారని, అట్టి వారిని గుర్తించి పన్ను చెల్లింపు పరిధిలోకి తీసుకురావాలని సూచించారు. పన్ను ఎగవేతదారులను కట్టడి చేయాలంటే అధిక మొత్తంలో జరిగే లావాదేవీలను గుర్తించడం కీలకమని, రూ. 40లక్షలకు పైగా జరిగిన లావాదేవీలను గుర్తించేందుకు బ్యాంకుల సహకారం తీసుకొని తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో వాణిజ్య పన్నుల శాఖ విజయవాడ డివిజన్ డిప్యూటీ కమిషనర్ కే పి శైలజ శ్రీ, పెనమలూరు, గుడివాడ, మచిలీపట్నం డివిజన్ల సహాయ కమిషనర్లు చిరంజీవి, రాజ్ కుమార్, వి వెంకటేశ్వరరావు, డిప్యూటీ సహాయ కమిషనర్ తిరుమలయ్య పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి దేవాలయం వద్ద మజ్జిగ పంపిణీ



**పామర్రు ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ :** పామర్రు మండల పరిధిలోని ఉర్రపూడి – పోలవరం అడ్డ రోడ్డు వద్ద గల శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం వద్ద దాతల సహకారంతో మంగళవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేసవికాలంలో భక్తుల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ పంపిణీ చేయాలనే లక్ష్యంతో ముందుకు వస్తున్న దాతలకు ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి పి.వి.ఎన్.వి.ప్రసాదరావు కృతజ్ఞతలు తెలిపారు. ఉంద్రపూడి గ్రామానికి చెందిన తాడిశెట్టి వెంకటేశ్వరరావు, మట్టా వెంకటేశ్వరరావులు తొలి రోజున మజ్జిగ సమకూర్చినట్లు ప్రసాదరావు తెలిపారు.

# ప్రతి బంగారు కుటుంబానికీ ఆర్ధిక, సామాజిక అభివృద్ధి ప్రణాళిక

**సమగ్ర సమాచారం ఆధారంగా రూపకల్పనకు కసరత్తు**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ :** జిల్లాలో పీ-4 సర్వే ఆధారంగా గుర్తించిన ప్రతి బంగారు కుటుంబానికీ ఆర్థిక, సామాజిక అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనకు కృషిచేయడం జరుగుతోందని, ఇందులో భాగంగా గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో బంగారు కుటుంబాల నుంచి సమాచారాన్ని సేకరించడంలో జిల్లాస్థాయి అధికారులు.. క్షేత్రస్థాయి అధికారులతో పటిష్ట సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. బంగారు కుటుంబాలు-మార్గదర్శుల అనుసంధానం, బంగారు కుటుంబాల ఆర్థిక, సామాజిక అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో డీఎల్‌డీవోలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా పీ-4 విధానం అమల్లో భాగంగా గుర్తించిన బంగారు కుటుంబాల సమగ్రాభివృద్ధికి మార్గదర్శులతో అనుసంధానం చేయాల్సిన అవసరముందని, ప్రతి బంగారు కుటుంబ స్థితిగతులు, అందుబాటులో ఉన్న వనరులు, ప్రస్తుతం ప్రభుత్వం నుంచి అందుతున్న సహాయం, మార్గదర్శుల నుంచి అవసరమయ్యే వనరుల మద్దతు తదితరాలతో ప్రతి బంగారు కుటుంబానికీ స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలను రూపొందించి, అమలుచేయాల్సిన అవసరముందన్నారు. ఈ నేపథ్యంలో తొలిదశలో గుర్తించిన సచివాలయాల పరిధిలోని



2,260 బంగారు కుటుంబాల్లో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ప్రతి బంగారు కుటుంబాన్ని సందర్శించి, 18 అంశాలకు సంబంధించిన సమాచారాన్ని తీసుకోవాలని, వీటి ఆధారంగా అధికారులు నివేదికలు రూపొందించి, సమర్పించాలన్నారు. డీఎల్‌డీవోలు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు దీనిపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని, ప్రక్రియను సమర్థవంతంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. తర్వాతి దశలో తలసరి ఆదాయం (పీసీఐ), జిల్లా స్థూల రాష్ట్రీయోత్పత్తి (జీడీడీపీ), ప్రతి రంగంలోనూ స్థూల విలువ జోడింపు (జీవీఏ)లో వృద్ధికి ప్రణాళికాయుత చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.

సమావేశంలో గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, విజయవాడ డీఎల్‌డీవో నిర్మల, తిరువూరు డీఎల్‌డీవో శ్యామల తదితరులు హాజరయ్యారు.

# కాంగ్రెస్ పార్టీ పునర్వైభవానికి కార్యాచరణ ప్రకటించిన ఏఐసీసీ





**విజయవాడ మేజర్ న్యూస్ :** దేశంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల ఎంపికలో అనుసరించాల్సిన విధివిధానాలలో పారదర్శకత పెంచేందుకు, బలమైన నాయకత్వాన్ని తయారు చేసుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకునేలా గుజరాత్ రాష్ట్రాన్ని ఒక నమూనాగా తీసుకోవడం జరిగిందని సీడబ్ల్యూసీ సభ్యులు, ఏపీసీసీ పూర్వ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు తెలిపారు. ఇటీవల కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయంలో భాగంగా గుజరాత్ రాష్ట్రాన్ని ఒక మోడల్ రాష్ట్రంగా అధిష్టానం ఎంపిక చేసిందన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల ఎంపికలో మార్పుల చేయడంలో భాగంగా మంగళవారం అహ్మదాబాద్‌లోని రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన ఏఐసీసీ పరిశీలకుల సమావేశానికి ఆంధ్రప్రదేశ్ నుంచి గిడుగు రుద్రరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు ఆయన మీడియాకు వివరించారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాల పరిశీలకులకు మతతత్వాన్ని బలహీనపరిచేలా ప్రజలలో జాతీయ భావన కలిగించేందుకు పార్టీ యువ నాయకుడు రాహుల్ గాంధీ, ఏపి ఇంచార్జ్ కేసీ వేణుగోపాల్, ఆయా రాష్ట్రాలలో పార్టీలో కీలక పాత్ర పోషిస్తున్న నాయకులు పాల్గొని దిశానిర్దేశం చేశారన్నారు.

దేశంలోని బీజేపీ పాలిత రాష్ట్రాలలో మైనార్టీల రక్షణపై సమావేశంలో చర్చ జరిగినట్లు తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి దేశంలో ప్రభుత్వం మారకపోతే మైనార్టీ వర్గాలకు రక్షణ ఉండదని సదస్సులో పాల్గొన్న నాయకులు ఆందోళన వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీని అధికారం దిశగా పయనింపజేసేందుకు పార్టీ అధిష్టానం నుండి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు గిడుగు రుద్రరాజు తెలిపారు.

# ఉల్లాస్ అక్షరాస్యతా కార్యక్రమ లక్ష్యాలపై దృష్టిపెట్టండి



**మే 5వ తేదీ నుంచి సెప్టెంబర్ వరకు అక్షరాస్యత కార్యక్రమాలు**

**విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు పటిష్ట**

**సమన్వయంతో పనిచేయండి**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ :** పదిహేనేళ్లకు పైబడిన వారిలో నిరక్షరాస్యులను గుర్తించి.. వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడంతో పాటు ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత పెంపొందించేందుకు ఉద్దేశించిన ఉల్లాస్ (అండర్‌స్టాండింగ్ లైఫ్‌లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ) కార్యక్రమ లక్ష్యాలపై అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఉల్లాస్ కార్యక్రమం అమలుపై కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన పాఠశాల విద్య, వయోజనవిద్య, డీఆర్‌డీఏ, గ్రామ-వార్డు సచివాలయాలు, ఐసీడీఎస్‌బీ సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం అమలుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా దృష్టిసారించాయని, పథకం లక్ష్యాల సాధనకు అధికారులు కృషిచేయాలని సూచించారు. నిరక్షరాస్యులైన స్వయం సహాయక సంఘాల సభ్యులతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లోని ఆయాలు, కుక్‌లు, హెల్పర్లు, నైట్ వాచ్‌మ్యాన్లు, అంగన్వాడీ సహాయకులు తదితరులను గుర్తించి, అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. 2025-26లో జిల్లాలో మొత్తం 27,386 మందిని లక్ష్యంగా నిర్దేశించుకోగా గ్రామీణ మండలాల్లో 11,400 మందిని, విజయవాడ అర్బన్ పరిధిలో 14,300 మందిని, నాలుగు మున్సిపాలిటీల పరిధిలో 1,686 మందిని గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. స్వయం సహాయక సంఘాల్లోని కొందరు మహిళలు సంతకం పెట్టలేని పరిస్థితి ఉందని, వారు సంతకం చేసేలా, చదవగలిగేలా చూడాలన్నారు. ఉల్లాస్ కార్యక్రమం కింద ఈనెల 16వ తేదీ నుంచి ఆరు రోజులపాటు సర్వే చేసి నిరక్షరాస్యులను గుర్తించాలని ఆదేశించారు. జిల్లాస్థాయిలో మండల అధికారులకు, మండల స్థాయిలో వాలంటీర్ ఉపాధ్యాయులకు శిక్షణ అనంతరం మే 5వ తేదీ నుంచి సెప్టెంబర్ వరకు అక్షరాస్యత కార్యక్రమాలు మొదలవుతాయన్నారు. ఈ కార్యక్రమం అయిదు నెలల పాటు 200 గంటల వ్యవధిలో రోజుకు 2 గంటల పాటు అంగన్వాడీ కేంద్రాలు, కమ్యూనిటీ సెంటర్లను సాయంత్రం సమయాల్లో అక్షరాస్యత కేంద్రాల కోసం వినియోగించడం జరుగుతుందని చెప్పారు. ఉల్లాస్ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా అమలు చేయాలని సమన్వయ శాఖల అధికారులను కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. సమావేశంలో ఉల్లాస్ కార్యక్రమ నోడల్ అధికారి జి.ప్రసాద్‌రావు, డీఈవో యూవీ సుబ్బారావు, ఐసీడీఎస్ పీడీ డి.శ్రీలక్ష్మి, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.

## నందిగామలో ఈతకు వెళ్లి బాలుడు మృతి



**నందిగామ , ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ :** పట్టణం కుమ్మర బజార్‌లో నివాసం ఉంటున్న సాంబుల రామకృష్ణారెడ్డి కుమారుడు శివ సాయి కృష్ణారెడ్డి (13) నలుగురు స్నేహితులతో కలిసి నందిగామ మునీరు బ్రిడ్జి క్రింద స్నానానికి వెళ్లి లోతులో పడి మృతి చెందాడు. శివ సాయి మరియాని వాస్ స్కూల్లో ఆరో తరగతి చదువుతున్నాడు. మంగళవారం ఉదయం స్కూల్‌కి వెళ్లి మధ్యాహ్నం నుంచి స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లినట్లు సమాచారం. శవాన్ని పంచనామా నిమిత్తము నందిగామ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అక్రమంగా మట్టి తవ్వుతారనే సమాచారంతో ఫిర్యాదు

**ఫిర్యాదు చేసిన వ్యక్తిపై దాడి**

**దాడి పై స్పందించని తెలుగుదేశం నాయకులు**

**దాడి చేసిన వారిని పార్టీ నుంచి బహిష్కరించాలని డిమాండ్**





**పెదపారుపూడి, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన పెదపారుపూడిలో అక్రమంగా మట్టి తవ్వుతున్నారని ఫిర్యాదు చేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పునుకొల్లు వీర వెంకట నాగ బెనర్జీ పై గ్రామ సర్పంచ్ భర్త చప్పిడి కిషోర్ వర్గం దాడి చేసింది. దీనిపై మంగళవారం బెనర్జీ ఆయన నివాసం వద్ద విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ బేతవోలు- పెదపారుపూడి పొలిమేర డొంక తవ్వటానికి సన్నాహాలు చేస్తున్నారని తెలిసి ముందుగానే అధికారులకు ఫిర్యాదు చేశానన్నారు. ఆ డొంక తవ్వటం వల్ల వర్షాకాలంలో చంద్రయ్య కాలువలో నీళ్లు పొంగి రైతులకు పంట నష్టం జరుగుతుందని తెలిపారు. తాను ఫిర్యాదు చేయటంతో శనివారం రాత్రి సెంటర్లో ఒంటరిగా ఉన్న సమయంలో చప్పిడి కిషోర్, చప్పిడి మాణిక్యాలరావు, పీత రతన్ రాజు అనే ముగ్గురు వ్య క్తులు తనపై దాడికి చేశారన్నారు. ఇదే విషయాన్ని తెలుగుదేశం పార్టీ మం డల నాయకులు, నియోజవర్గ నాయకుల దృష్టికి తీసుకువెళ్లగా ఎటు వంటి స్పందన లేకపోవటం చాలా బాధాకరమైన విషయమన్నారు. అనంతరం భాను మాట్లాడుతూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి సతీమణి భారతి పై అను చిత వ్యాఖ్యలు చేసిన చేబ్రోలు కిరణ్ ని టిడిపి పార్టీ నుంచి సస్పెండ్ చేశా రు. అలాగే సీనియర్ నాయకులు తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుం డి ఇప్పటి వరకు పార్టీని నమ్ముకున్న వ్యక్తి బెనర్జీ పై దాడి చేసిన వాళ్ళని కూడా పార్టీ నుంచి సస్పెండ్ చేసి వాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

**ఆర్ఐ తీరుపై రైతుల ఆగ్రహం**

అనంతరం గ్రామస్తులతో కలిసి తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వటానికి వచ్చిన రైతుల పై నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆర్ఐ శ్రీనివాస్ పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటీ తహసిల్దార్ ధనలక్ష్మి జోక్యంతో రైతులు అగ్రహాన్ని తగ్గించుకొని ఆమెకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు గారపాటి వీర వెంకట బాబూరావు, గోగినేని పున్నయ్య, పాలడుగు గణేష్, పునుకొల్లు మురళీకృష్ణ, అడుసుమిల్లి శ్రీనివాస కుమార్, పలువురు రైతులు పాల్గొన్నారు.

